

# నవభూమి
## తెలంగాణ అనుబంధం

30 అక్టోబర్,2024 బుధవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


## జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై
# ప్రత్యేక దృష్టి

- గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలి
- పాత నేరస్తులు, అలవాటు పడిన నేరస్తులపై పిడి యాక్ట్ నమోదు చేసి, గంజాయి సాగు, అక్రమ రవాణా చేసిన వ్యక్తుల ఆస్తులను కోర్టుకు అటాచ్ చేయాలి
- సైబర్ క్రైమ్ కేసులలో బాధితులు కోల్పోయిన డబ్బు త్వరగా రీఫండ్ అయ్యే విధంగా చూడాలి
- మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన.. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్






**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా ఈ రోజు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో మంగళవారం నాడు నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్. ఈ సందర్భంగా పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని, ఆస్తి సంభందిత నేరాలకు సంభందించి పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. యన్.బి.డబ్ల్యు ఎక్సిక్యూషన్ కొరకు సర్కిల్ పరిధిలో టీమ్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులలో నిందితులను పి.టి వారెంట్ ద్వారా కోర్టులో ప్రవేశపెట్టి సైబర్ బాధితులు కోల్పోయిన లేదా హోల్డ్ చేయబడిన డబ్బు తిరిగి బాధితులకు అందే విధంగా చూడాలన్నారు. యన్.డి.పి.యస్. కేసులలో నేరస్తులపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలని, వాణిజ్య పరంగా 20 కిలోల బరువు కలిగిన గంజాయిని రవాణా చేసిన గంజాయి స్మగ్లర్ల ఆస్తులను కోర్టుకు అటాచ్ చేయాలని యస్.హెచ్.ఓ.లకు సూచనాలు చేశారు.

డ్రగ్ దుర్వినియోగం, ఆన్లైన్ మోసాల గురించి జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులు ఎవరైన గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అలవాటు పడిన నేరస్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలన్నారు. ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930 లేదా యన్.సి.ఆర్.బి. పోర్టల్ నందు నమోదు చేయాలని అన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలి. ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనదారులతో మర్యాదగా మాట్లాడాలన్నారు.

జాతీయ మెగా లోక్ అదాలత్ లో సైబర్ క్రైమ్ రీఫండ్ ప్రాసెస్ నందు బాధితులు కోల్పోయిన డబ్బును తిరిగి అంధించడంలో తెలంగాణ రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లాను 3-వ స్థానంలో నిలిపిన సైబర్ సెల్, కోర్టు డ్యూటి, యన్.బి.డబ్ల్యు, డీసీఆర్బీ అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ సమీక్షా సమావేశంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, సైబర్ క్రైమ్ డియస్పి వేణు గోపాల్ రెడ్డి, యస్.బి. ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, నగేష్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఎస్.ఓ.టి. ఇన్స్పెక్టర్ రామ నాయుడు, సర్కిల్ ఇన్స్పెక్టర్స్, సబ్- ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు ఇంజినీరింగ్ విద్యార్థి బలి



**ఘట్‌కేసర్-నవభూమి:** ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు నష్టపోయిన ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఘట్‌కేసర్ ఎస్సై ప్రభాకర్‌రెడ్డి వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కడారిగూడెం గ్రామానికి చెందిన గణేష్ (22) ఘట్‌కేసర్‌లోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్నాడు. స్నేహితులతో కలిసి కీసర మండలం రాంపల్లిలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఈ నెల 23న రాత్రి 9గంటల ప్రాంతంలో ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ సమీపంలో పురుగుల మందు తాగాడు. స్థానికులు గాంధీ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. గణేష్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లో భారీగా నష్టపోయి అప్పులపాలయ్యాడు. ఒత్తిడి పెరగడంతో వాటిని తీర్చే మార్గం కానరాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



# పేలుళ్లపై విచారణ చేస్తాం

- షాద్ నగర్ ఏసిపి ఎన్.సి.హెచ్ రంగస్వామి
- చౌడమ్మ గుట్ట బ్లాస్టింగ్ స్థలాన్ని సందర్శించిన పోలీసులు బ్లాస్టింగ్ నిలిపివేయాలంటూ బాలాజీ టౌన్ షిప్ కాలనీ ప్రజల వేడుకోలు
- అర్ధరాత్రి పూట కూడా బ్లాస్టింగులకు పాల్పడుతున్నారు

**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ బాలాజీ టౌన్షిప్ కాలనీ సమీపంలో చౌడమ్మ గుట్టపై జరుగుతున్న పేలుళ్ల వ్యవహారంపై స్థానిక ఏసిపి ఎన్.సి.హెచ్ రంగస్వామి, పట్టణ సీఐ విజయకుమార్ తదితరులు పరిశీలించారు. మంగళవారం స్థానిక నేతలు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, లంకాల రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్థానికులు పోలీసుల వెంట చౌడమ్మ గుట్ట వద్దకు వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాత్రింబవళ్లు పేలుళ్లు సంభవిస్తున్నాయని దీనివల్ల ప్రజలకు ప్రశాంతత కరువైందని స్థానికులు పోలీసుల దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన స్థానిక ఏసిపి రంగస్వామి నిర్వాహకులను పిలిచి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన అనుమతి ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి ఫిర్యాదులు రాకూడదని, ప్రజలకు అభద్రత భావం ఏర్పడకూడదని పేర్కొన్నారు. అక్కడ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పేలుళ్లు జరగడంలేదని నిర్వాహకులు పోలీసుల దృష్టికి తెచ్చారు. స్థానికంగా భిన్నభిప్రాయాలు వస్తున్నాయని, అసలు పేలుళ్ల విషయంలో ఏం జరుగుతుందో వెంటనే ప్రత్యేక విచారణ చేపట్టాలని చౌడమ్మ గుట్టపై పేలుళ్లు జరుగుతున్నాయా? లేక సమీపంలో ఎక్కడైనా పేలుళ్ల కార్యక్రమాలు జరుగుతున్నాయా? విచారించాలని స్థానిక సీఐ విజయ్ కుమార్ కు ఏసిపి ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని ఏసిపి రంగస్వామి తెలిపారు. దీనిపై వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

**పోలీసులకు స్థానికుల ఫిర్యాదు**

బాలాజీ టౌన్ షిప్ కాలనీవాసులు చౌడమ్మ గుట్టపై జరుగుతున్న పేలుళ్ల విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు మంగళవారం చౌడమ్మ గుట్టను సందర్శించడంతో స్థానికులు పోలీసుల వద్దకు వచ్చారు. నిర్వాహకులు అదేవిధంగా స్థానికులతో పోలీసులు మాట్లాడారు. అసలు పేలుళ్లు జరుగుతున్నాయని కొందరు జరగలేదని మరికొందరు వాదన వినిపిస్తున్నాడంతో అసలు ఏం జరుగుతుందో మొత్తం విచారణ జరపాలని చెప్పడంతో స్థానికులు సంతృప్తి చెందలేదు. స్థానికులు మాత్రం ఇక్కడ పేలుళ్లు ఆపాలని ఇళ్ల మధ్య పేలుళ్లు సరికావని పోలీసుల దృష్టికి తెచ్చారు. అర్ధరాత్రి ఒంటిగంట పూట కూడా పేలుళ్లు జరుగుతున్నాయని దీనివల్ల తమ భవనాలు కంపిస్తున్నాయని, వాహనాలపై రాళ్లు పడుతున్నాయని ఒకవేళ మనుషులపై పడితే పెద్ద ప్రమాదమే జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సంఘటనపై పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, లంకాల రాఘవేందర్ రెడ్డి తదితరులు మీడియాతో మాట్లాడుతూ..

ఎన్నిసార్లు పేలుళ్లపై ఫిర్యాదులు చేసిన తమగోడు నిర్వాహకులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. తమ కాలనీకి ఈ పేలుళ్ల వల్ల పెద్ద ప్రమాదమే పొంచి ఉందని వెంటనే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పేలుళ్లను ఉన్నఫలంగా ఆపాలని వారు డిమాండ్ చేశారు.

## డ్రగ్స్ విక్రయిస్తూ పట్టుబడిన యువకుడు

**వనస్థలిపురం-నవభూమి:** చదువుకునేందుకు నగరానికి వచ్చిన ఓ యువకుడు మాదకద్రవ్యాలకు బానిసై.. వాటిని విక్రయిస్తూ పట్టుబడ్డాడు. నెల్లూరు జిల్లాకు చెందిన జాన్ (26) బీటెక్ పూర్తిచేశాడు. సాఫ్ట్‌వేర్ స్కిల్స్ నేర్చుకునేందుకు హైదరాబాద్‌కు వచ్చి జేఎన్‌టీయూలో చేరాడు. ఈ క్రమంలో డ్రగ్స్‌కి అలవాటు పడ్డాడు. డబ్బుల కోసం తానే మాదకద్రవ్యాలు అమ్మడం ప్రారంభించాడు. ఎండీఎంఏ మాదకద్రవ్యాన్ని గ్రాము రూ.2500కు కొనుగోలు చేసి, రూ.5 వేలకు విక్రయిస్తున్నాడు. వనస్థలిపురం సుష్మా సమీపంలో అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ: ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**వీపనగండ్ల అక్టోబర్ 30 నవభూమి–** వనపర్తి జిల్లా కేంద్రంలో రైతంగా నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు హాజరవుతున్న సందర్భంగా,వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామం నుండి వనపర్తి జిల్లా కేంద్రానికి తరలి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కేంద్రంలో రైతన్న కోసం రణబాట నిరసన కార్యక్రమానికి జిల్లాలో నలుమూలల నుండి భారీ ఎత్తున రైతులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ను అమలు చేయకపోవడంతో రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ రైతు భరోసా కార్యక్రమానికి పిలుపునిచ్చారు. పిలుపుమేరకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పుల్గర్ చర్ల గ్రామం నాయకులు తరలి వెళ్లారు.

# ఆద్య సీడ్స్ పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు




**వికారాబాద్ అక్టోబర్ 29 నవభూమి జిల్లా ప్రతినిధి–** ఆద్య సీడ్స్ పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఏ ఎస్ ఎం శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. నవాబ్ పేట్ మండలం శేరిగూడ గ్రామంలోని రైతు ఎం.డి యూసుఫ్ పంట పొలంలో నూజివీడు సీడ్స్ వారి ఆద్య పత్తి విత్తనాలు సాగు చేసిన పొలాన్ని మంగళవారం సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆద్య పత్తి రకం తొందరగా పంట కోతకు వచ్చి పెద్దపెద్ద కాయలతో సుమారు 80 నుంచి 100 వరకు రావడంతో రైతు సంతోషం వ్యక్తం చేశారు. దీంతోపాటు పత్తి తీయుటకు సులభంగా వచ్చి పత్తి తెగుళ్లను తట్టుకొని రైతుకు అధిక లాభాలు సాధించవచ్చు అని పేర్కొన్నారు. అధిక వర్షాలకు తట్టుకునే స్వభావంతో పాటు అధిక దిగుబడి సాధించడం పట్ల రైతు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఓ బాల ప్రసాద్,ఎం. ఓ శ్రీకాంత్,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా రేణుక మాత అభిషేకం



**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోయి. ఆది శక్తి పరాశక్తి అయినా ఎల్లమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని గౌడ సంఘం సభ్యులు అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 44వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ పూజారి వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు విస్తృత ఏర్పాట్లు

■ **కలెక్టర్లకు దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు**



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్షేత్రస్థాయిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, సందీప్ కుమార్ సుల్తానియా లతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్ష్యాలు, విధివిధానాలు, కార్యాచరణ గురించి వివరిస్తూ, సర్వే విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన ఈ కార్యక్రమంలో అందరిని భాగస్వాములు చేస్తూ సర్వేను సమగ్రంగా జరిపించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదపడాలన్న సమున్నత ఆశయంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపడుతోందని అన్నారు. సర్వే కోసం ఆయా బ్లాక్ ల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను గుర్తించాలన్నారు. 2011 జనాభా గణన అనుసారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసుకోవాలని, కొత్తగా ఏర్పడిన కాలనీలు ఉంటే బ్లాక్ లను అప్ డేట్ చేసుకోవాలని అన్నారు. 150 కుటుంబాలకు ఒకరు చొప్పున ఎన్యుమరేటర్లకు నియమించాలని, పది మంది ఎన్యుమరేటర్లకు ఒకరు చొప్పున సూపర్వైజర్లను సర్వే ప్రక్రియ పర్యవేక్షణ కోసం గుర్తించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క కుటుంబం సైతం మినహాయించబడకుండా ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్ లో ఇంటింటి సర్వే జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రణాళిక శాఖ ఈ సర్వేకు నోడల్ విభాగంగా వ్యవహరిస్తుందని, క్షేత్రస్థాయిలో ప్రతి మండలానికి ఒక నోడల్ ఆఫీసర్ గా జిల్లా స్థాయి అధికారిని నియమించాలని, అదనపు కలెక్టర్ జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరించాలని, సర్వే విజయవంతానికి కలెక్టర్లు స్వీయ పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి వివరాలను కూడా సర్వే సందర్భంగా సేకరించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించాలని, సర్వే నిర్వహణ కోసం అవసరమైన మెటీరియల్ ను ఎన్యుమరేటర్లకు సమకూర్చాలని అన్నారు. సర్వే కోసం ఎన్యుమరేటర్లు వచ్చే సమయానికే ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ బుక్కులను వారి దగ్గర ఉంచుకునేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. సర్వే కోసం వెళ్లిన సమయంలో ఎన్యుమరేటర్లు హుందాగా వ్యవహరించాలని, సర్వే ప్రధాన ఉద్దేశ్యాన్ని తెలియజేయాలని, ప్రశ్నావళికి అనుగుణంగానే సమాచారం సేకరణ జరపాలన్నారు. సేకరించిన వివరాలు గోప్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాచారాన్ని ఆన్ లైన్లో నిక్షిప్తం చేసేందుకు సరిపడా ఆపరేటర్లను నియమించి వారికి శిక్షణ ఇప్పించాలన్నారు. ఆన్ లైన్లో వివరాల నమోదులో తప్పిదాలు, లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని, సకాలంలో ఈ ప్రక్రియను పూర్తి చేయించాలని సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రగతిని రోజువారీగా పర్యవేక్షించాలని, అన్ని శాఖలను సమన్వయపరుస్తూ ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే విజయవంతానికి కృషి చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో స్థానిక అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, సి పి ఓ బాలసౌరి , ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, ఎం పి డి ఓ లు, తహసీల్దార్ లు మునిసిపల్ కమీషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

■ **చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం**



**వికారాబాద్ అక్టోబర్ 29 నవభూమి జిల్లా ప్రతినిధి** మూడవసారి కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టి ప్రపంచ దేశాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ.ఉత్సాహవంతులుగా ముందుకు వచ్చి బిజెపి సభ్యత్వం తీసుకుంటున్న ప్రజలులిచేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, సభ్యత్వ నమోదు కార్యక్రమ నియోజకవర్గ ఇంచార్జ్ కేఎస్ రత్నం పేర్కొన్నారు మంగళవారం వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్ పెట, మండలాల్లో చక్రంపల్లి, అంమ్రాది కుర్దు,



పట్లూర్ లో సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొని, బంట్వారం, ధారూర్, వికారాబాద్ మండల నాయకులకు పలు సూచనలు చేసిన చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంచార్జ్ కేఎస్ రత్నం, జిల్లా పార్టీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, నియోజకవర్గం కోఆర్డినేటర్ వడ్ల నందు, సీనియర్ నాయకులు కేపీ రాజు.వికారాబాద్ జిల్లాలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని, జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్, మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బుజంగ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, చక్రం పల్లి వెంకట్ రెడ్డి నాయకులు, కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.లి

# ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న అవుట్ నర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ప్రభుత్వం మంజూరు చేయాలి

**మోమిన్ పేట్ నవభూమి. ప్రతినిది-** జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి తుల్జారామ్ గౌడ్,, మోమిన్ పే ట్.. తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న లక్ష 50 వేల మంది అవుట్ నర్సింగ్ ఉద్యోగులకు గత ఐదు సంవత్సరాల నుండి జీతాలు రావడంలేదని వారికి వెంటనే ప్రభుత్వం జీతాలు మంజూరు చేయాలని వికారాబాద్ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి తుల్జారాం గౌడ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల నుంచి వస్తున్న బిల్లుల సొమ్ము విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఉద్యోగులు పెట్టుకున్న సిలిండర్ లీవ్ వైద్య ఖర్చులు జిపిఎఫ్ రుణాలు పొదుపునిధులు తదితర బిల్లులు సంవత్సరాలతరబడి తరబడి పెండింగ్లో ఉన్నాయన్నారు అంతేకాదు వాళ్ల



పొదుపు చేసుకున్న డబ్బులను కూడ వారి అత్యవసరాలకు అందడం లేదన్నారు పిల్లలకు పిల్లలకు చదువులకు వైద్య ఖర్చులకు ఉపయోగపడవలసిన పొదుపు బిల్లులు కూడా విడుదల కావడం లేదు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తూ ఉద్యోగులకు కాంట్రాక్టర్లకు ప్రధానంగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డి ఏ లు సి ఆర్ సి లు ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు

# మండలానికి మల్లయ్య చేసిన సేవలు అభినందనీయం

### పదవీ విరమణ కార్యక్రమంలో పూలమాల శాలువాతో ఘన సన్మానం -మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్





**కల్వకుర్తి,నవభూమి:-** కడ్తాల్ మండలంలో ఎంపీడీవో ఆఫీస్ లో అటెండర్ గా పనిచేసే మంగళవారం రోజు పదవీ విరమణ పొందుతున్న కోశిక మల్లయ్య దంపతులకు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు.నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండలానికి మల్లయ్య మరవలేనివని అభినందించారు.అలాగే కడ్తాలపై ప్రేమ ఉంటే రానున్న రోజుల్లో కూడా తను ప్రభుత్వ ఉద్యోగులకు కాకుండా సాధారణ వ్యక్తిగా సేవలను అందించాలని కోరారు.మల్లయ్య పలకరింపు ప్రేమ అనురాగాలను నింపేవని అన్నారు.మల్లయ్య పలకరింపు కుటుంబంలో సభ్యుడిలా పలకరించేవాడని తెలిపారు.మల్లయ్య ఎక్కడున్నా ఆయురారోగ్యాలతో భగవంతుడు ఆయనను నిండు నూరేళ్ల ఆయిస్తున్న ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత,ఎంపీ ఓ విజయ్ కుమార్, మాజీ వైస్ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులుబాబా,అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన మహిళకు ఆర్థిక సహాయం అందించిన కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి,నవభూమి:-** చారకొండ మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఓర్సు అంజమ్మ ఆదివారం రోజు ఆబిడ్స్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడి అంజమ్మ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మహిళా గాయపడిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి వెంటనే స్పందించి గాయపడిన అంజమ్మ కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది.ఆర్థిక సహాయం అందించడంతోపాటు అంజమ్మ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చారకొండ మండలం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దేరంగుల నాగార్జున,మరియు దేరంగుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను

## మర్యాద పూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్ మెంచు నగేష్

- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్‌గా మెంచు నగేష్ బాధ్యతల స్వీకరణ
- అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి విశేష కృషి చేస్తా
- అదనపు కలెక్టర్ మెంచు నగేష్







**మెదక్ ప్రతినిధి నవభూమి** అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించ డానికి విశేష కృషి చేస్తా అదన పు కలెక్టర్ మెంచు నగేష్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా నియమితులైన మెంచునగేష్ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలనలో కలెక్టర్ సూచనలు సలహాలు పాటిస్తూ వివిధ శాఖల అధికారులసమన్వయంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు విశేష కృషి చేస్తాననితెలిపారు.అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మెంచు నగేష్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు, జర్నలిస్టులు, సిబ్బంది పూల బొకేలు శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు.

# బాలానగర్ మున్సిపాలిటీగా మారనుండడం మంచి పరిణామం

- కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షుడు గోనెల రమేష్ హర్షం
- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** బాలనగర్ త్వరలో మున్సిపాలిటీగా మారబోతుండడం ఒక మంచి పరిణామమని, ఉమ్మడి బాలానగర్, రాజాపూర్ మండలాల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షుడు గోనెల రమేష్ పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని కొనియాడారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డిని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని పలు వినతులను సీఎం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. అందులో భాగంగా ఉమ్మడి బాలానగర్ ను మున్సిపాలిటీగా మార్చేందుకు ఎమ్మెల్యే పూనుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించడం సంతోషకరమన్నారు. పార్టీలకతీతంగా ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్ని తాండాలకు, గ్రామాలకు, మండలాలకు రోడ్లను మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. అతి తక్కువ కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గొనెల రమేష్ వివరించారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది

- షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రజా సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ స్థాయి సెమినార్ మినీ యూనివర్సిటీలలో జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతు తెలంగాణ ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది కానీ మిగులు బడ్జెట్ లో ఉన్న తెలంగాణను ఏడు లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టింది గత టిఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన మండిపడ్డారు. ఏడు లక్షల కోట్ల అప్పుకు ప్రస్తుత ప్రజా పాలన రేవంత్ రెడ్డి నాయకత్వన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కట్టి ప్రజలకు ఇచ్చిన హామీలైన ఉచిత బస్సు సౌకర్యం కావచ్చు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కావచ్చు, సబ్సిడీ గ్యాస్ కావచ్చు, రైతు రుణమాఫీ కావచ్చు అన్నిటిని కూడా ఈ పది నెలల కాలంలో హామీలు నెరవేర్చుకుంటూ పోతున్నామని అన్నారు. ఇంకా మన ముందల టిఆర్ఎస్ హయాంలో అసంతృప్తిగా పూర్తి చేసిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళలకు 2500 నగదు పెంచిన పింఛన్ల పంపిణీ తదితర హామీలు నెరవేర్చాల్సిన అవసరం ఉంది ఇవన్నీ కూడా తప్పక నెరవేరుస్తామని ఆయన ప్రజానీకానికి తెలియజేశారు. కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై నిత్య పోరాటాలు నిర్వహిస్తున్నారు. వారి పోరాటాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఈ రెవెన్యూ డివిజన్ పరిధిలో పేదలకు సంబంధించి ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొందరు పనికట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని అవన్నీ నమ్మవద్దని ప్రజానీకానికి తప్పక ప్రజా పాలన ప్రతి సమస్యను పరిష్కరించే దృష్టిగా కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం వ్యాకాస జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య అధ్యక్షత వహించగా, రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, ఎన్ బాల మల్లేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపిఐ జిల్లాకార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి వ్యాకాస జిల్లా అధ్యక్షులు జే అంజయ్య, సిపిఐ చౌదరి గూడ మండల కార్యదర్శి జి వెంకటేష్, సిపిఐ కొందుర్గు మండల కార్యదర్శి భాగాల నరసింహ, వ్యాకాస డివిజన్ నాయకత్వం రమేష్, ఎం కృష్ణ, రాజు, రాములు, శేఖర్ స్వరూప, కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు శుభాకాంక్షలు

## గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం ధర్మనాయక్ ఆర్ శ్రీ రామ్ నాయక్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో షాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని కలవడం జరిగింది ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ అయినందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అదే రకంగా రాష్ట్రంలో గిరిజనుల సమస్యల పరిష్కారం దిశగా ప్రయత్నం చేయాలని కోరడం జరిగింది అదే రకంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి అనంతరం భారత రాజ్యాంగం పుస్తకం బహుమతిగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీను నాయక్ హిరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సదర్ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**కల్వకుర్తి,నవభూమి:–** తలకొండపల్లి మండల్ చుక్కాపూర్ గ్రామపంచాయతీ లోని సదర్ సమ్మేళనం యాదవ్ సంఘం అధ్యక్షుడు కాగుల శేఖర్ ఉపాధ్యక్షుడు దశరథం కార్యదర్శి శ్రీశైలం కోశాధికారి యాదయ్య యాదవ సంఘం నాయకులు జోలం చెన్నయ్య పర్వతాలు సోదరులు ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్,పద్మ నరసింహ,మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్,ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ డైరెక్టర్ మావిళ్ళపల్లి వెంకటరెడ్డి, పాండురంగా రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,మాజీ జెడ్పి కోఆప్షన్ నెంబర్ ముజాపూర్ రెహమాన్,మాజీ వార్డ్ మెంబర్స్ శ్రీను,గుమ్మకొండ మల్లారెడ్డి,శ్రీధర్ రెడ్డి,భీష్మ చారి,కర్ణాకర్ రెడ్డి,మల్లేష్,ఉపాధ్యక్షుడు మల్లేష్,విష్ణు,శ్రీను,పాండు నాయక్,మాజీ ఎంపీటీసీ యాదయ్య,నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# వివిధ బదిలీ ఉద్యోగులకు కౌన్సిలింగ్



**రామకృష్ణాపూర్ అక్టోబరు 29 నవభూమి:** స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మహిళ బదిలీ వర్కర్లు,జనరల్ మజ్దూర్ లకు సర్ఫేస్ లో వివిధ 16 డెసిగ్నేషన్లో ఉద్యోగాల కమిటీ సభ్యులైన ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,డిజిఎంఐఇడి రాజన్న, డాక్టర్ ఎం జయవాని, ఏరియా హాస్పిటల్ మంగళవారం, కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళ బదిలీ వర్కర్లు,జనరల్ మజ్దూర్లు ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణ తర్వాత సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందని అన్నారు.ఈ అవకాశాన్ని మహిళ బదిలీ వర్కర్లు,జనరల్ మజ్దూర్ లు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం గోవిందరావు,ఆర్కే ఓసి గని మేనేజర్ సుధీర్ జక్కులవార్,సంక్షేమ అధికారి వంశీ,పి ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలు తప్ప మున్సిపాలిటీ అభివృద్ధి ఏది..?

- **బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్**
- **షాద్‌నగర్‌లో మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రజలు సంతృప్తిగా లేరు**



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఎప్పుడు విభేదాలు పంచాయతీలు తప్ప మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది ఏమీ లేదని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ యువ నాయకుడు చెట్ల వెంకటేష్ విమర్శలు వ్యక్తం చేశారు. పట్టణ మున్సిపాలిటీలో చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏమి జరగడంలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో స్థానిక మున్సిపాలిటీ ఘోరంగా వైఫల్యం చెందిందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ దీపాలు, సీసీ రోడ్లు, పారిశుద్ధ్యం తదితర విషయాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పట్టణంలో ఆయా కాలనీలకు వెళ్లి చూస్తే అభివృద్ధి పరిస్థితి అర్థం అవుతుందని ఆయన ఆరోపించారు. ఎల్లప్పుడూ పాలకవర్గం మధ్య విమర్శలే తప్ప అభివృద్ధి చేసింది ఏనాడూ లేదని చెట్ల వెంకటేష్ ఘాటుగా స్పందించారు. దాదాపు ఐదేళ్ల పాలనలో కనీసం కాలనీలో దోమలను కూడా నివారించలేకపోయారని ఎద్దేవా చేశారు. అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు తమ దృష్టికి కూడా వచ్చిందని చెట్ల వెంకటేష్ తెలిపారు. ఆర్థిక ప్రయోజనాలు తప్ప అభివృద్ధి విషయంలో గొప్ప అడుగులు ఏవి కనిపించలేదని చెట్ల వెంకటేష్ వాపోయారు. పట్టణ ప్రజలను అడిగితే ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా చెబుతారని మున్సిపాలిటీ ఎంత అభివృద్ధి సాధించిందో మీడియా బృందాన్ని వెంటబెట్టుకుని పట్టణమంతా తిరిగితే విషయం అర్థం అవుతుందని అన్నారు. నిధుల కేటాయింపు విషయంలో వస్తున్న ఆరోపణలపై వాస్తవాలు ఏమిటో విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని నిరూపించుకునే బాధ్యత కూడా పాలకవర్గంపై ఉంటుందని గుర్తు చేశారు. అక్రమ నిర్మాణాలు, అడ్డగోలు నిధుల కేటాయింపులు, వివిధ కార్యక్రమాల పేరిట అడ్డగోలు ఖర్చులు, స్థాయికి మించి నిధుల కేటాయింపు తదితరు అంశాల విషయంలో లోతైన విచారణ జరిగితే వాస్తవాలు తెలుస్తాయని చెట్ల వెంకటేష్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా మున్సిపల్ అధికారులు సిబ్బంది పారదర్శకంగా లేకపోతే ఈ పరిస్థితి వస్తుందని అన్నారు. గతంలో మున్సిపల్ పాలకవర్గం కమిషనర్ మధ్య విభేదాలు బహిరంగంగా పొడచూపాయాయని, ఆ తర్వాత ప్రస్తుతం ఎమ్మెల్యేకు, పలకవర్గానికి మధ్య పోస కుదరడం లేదని సమస్యలు ఏవైనా నష్టపోయేది మాత్రం ప్రజలేనని ఈ సందర్భంగా చెట్ల వెంకటేష్ చెప్పుకొచ్చారు.

# శతాధిక వృద్ధుడికి ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సన్మానం

- **వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న మాజీ ఎమ్మెల్సీ వెంకటరెడ్డి**
- **స్వతంత్ర సమరంలో వెంకట్ రెడ్డిది కీలక పాత్ర.**
- **ఘనంగా జన్మదిన వేడుకలు**
- **వెంకట్ రెడ్డిని సన్మానించిన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్**





**కురవి అక్టోబర్ 29 నవభూమి:** స్వతంత్ర సమరయోధుడు మాజీ ఎమ్మెల్సీ వెడవెల్లి వెంకటరెడ్డి 100వ జన్మదిన వేడుకలను సిరోల్ మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ఎమ్మెల్సీ కృషి ఎంతో ఉందని 100 సంవత్సరాలను పూర్తి చేసుకున్న ఆయన చూసి గర్వంగా ఉందని కొనియాడారు. ఈ రోజుల్లో 100 సంవత్సరాలుగా బ్రతకడం దేవుని కృపా అని ఆరోగ్యవంతమైన జీవనం గడుపుతూన్న వారికి ఇది సాధ్యమని అన్నారు అనంతరం శాలువాతో సత్కరించి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ఆయన అభిమానులు తండుపతండాలుగా తరలివచ్చారు. ఆయన వెంట కురవి మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, సిరోల్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలను పరిష్కరించండి

- **నవంబర్ 5, 6న ఖమ్మంలో జరిగే గిరిజన సమ్మేళనం జయప్రదం చేయండి**
- **తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ధర్మానాయక్, ఆర్ శ్రీరామ్ నాయక్**

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి ప్రతి జిల్లాకు ఐటిడిఏ ఏర్పాటు చేసి గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 5,6 తేదీలలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఏం ధర్మానాయక్ ఆర్ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోని సమస్యలు పరిష్కరించాలని అదే రకంగా గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం గిరిజనకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్లో చేర్చి రాష్ట్రంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ గిరిజన సంఘం నాయకులు హిరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- ప్రజల పక్షాన పోరాడే పార్టీ బిఆర్ఎస్ పార్టీయే
- బిఆర్ఎస్ పార్టీ ఒత్తిడితోనే విద్యుత్ చార్జీలు పెంచకుండా వెనక్కు తగ్గిన రాష్ట్ర ప్రభుత్వం
- రాష్ట్ర ప్రజలపై రూ.18500 కోట్ల భారం పడకుండా అడ్డుకట్టనే విజయ సూచికగా సంబురాలు
- మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లిఖార్జున్ గౌడ్




**మెదక్ ప్రతినిధి నవభూమి–** ప్రజల ప్రక్షాన పోరాడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని నేడు బిఆర్ఎస్ పార్టీ ఒత్తిడితో నే విద్యుత్ చార్జీలు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిరాష్ట్ర ప్రజలపై రూ.18,500 కోట్ల భారం పడకుండా అడ్డుకట్ట వేసిన సందర్భంగా విజయ సూచకంగా సంబురాలు నిర్వహిస్తున్నట్లు మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లిఖార్జున్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్,మాజీ ఏయం సి చైర్మన్ బట్టి జగపతి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించినందుకు రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మరియు జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆదేశానుసారం మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికిపాలాభిషేకం నిర్వహించినట్లు పేర్కొన్నారు. పది నెలల కాలంలోనే 18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని ప్రజలపై విద్యుత్ భారం మోపడాన్ని ప్రధాన ప్రతిపక్షంగా మాజీముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం వ్యతిరేకించారని తెలిపారు. అదేవిధంగా పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని దీనిపై ఈఆర్సీపి ఒప్పించగలి గారాని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షంగా తమ వాదనలోని సహేతుకత, న్యాయాన్ని ఈఆర్సీ గుర్తించి విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించిందని అన్నారు.విద్యుత్ పెంపు ప్రతిపాదనలను తిరస్కరిం చినందుకు బిఆర్ఎస్ పార్టీ, రాష్ట్ర ప్రజల పక్షాన ఈఆర్సీ చైర్మన్ శ్రీ రంగారావు, సభ్యులుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.విద్యుత్ చార్జీల పేరిట రూ. 18,500 కోట్ల అదనపు భారం ప్రజలపై మోపడాన్నిహైదరాబాద్, నిజామాబాద్, సిరిసిల్లలో నిర్వహించిన మూడు బహిరంగ విచారణలలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. ఇది తెలంగాణ ప్రజల విజయం అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు,కోకన్వీనర్ లు గడ్డమీద కృష్ణ గౌడ్, కండెల సాయిలు, మున్సిపల్ కౌన్సిలర్లు ఆకిరెడ్డి. కృష్ణారెడ్డి, భీమరి. కిషోర్, సుంకయ్య, మాజీ కౌన్సిలర్లు మాయ. మల్లేశం, సోహెల్, నాయకులు జయరాం రెడ్డి, సాదిక్ అలీ,సంగ. శ్రీకాంత్,అజ్జర్,రాజు, కిరణ్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్‌లను వెంటనే విడుదల చేయాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దినాకర్,ఉపాధ్యక్షులు పాపయ్య



**మెదక్ ప్రతినిధి నవభూమి–** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దినాకర్,ఉపాధ్యక్షులు పాపయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి దినాకర్,ఉపాధ్యక్షులు ఎర్ర పాపయ్య ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లు విడుదల చేయకపోవడం తో గురుకులలో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా నాయకులుకుమార్, రవితేజ,సిపతి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెదక్ జిల్లా కేంద్రంలో కరణం వెంకటేశం జయంతి వేడుకలు

## ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో హాజరై విజయవంత చేయండి, సంఘం బాధ్యులు బండి గోపాల కృష్ణ, తలారి సంతోష్



**మెదక్ ప్రతినిధి నవభూమి–** ముదిరాజ్ కులానికి ఎన్నిలేని సేవలు అందించిన కీ"శే" ముదిరాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కరణం వెంకటేశం 95వ జయంతి వేడుకలు మెదక్ జిల్లా కేంద్రంలోని మాయ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు మెదక్ పట్టణ ముదిరాజ్ సంఘ నాయకులు బండి గోపాల కృష్ణ సంతోష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజ్ కుల అభివృద్ధి కోసం ప్రభుత్వ ఉద్యగం వదిలి పెట్టుకొని నిరంతరం ముదిరాజ్ కులానికి పాటు పడిన మహోన్నత వ్యక్తి కరణం వెంకటేశం అన్నారు. గ్రామ గ్రామాన పర్యటించి ముదిరాజ్ సభ్యత్వాలు పెంచుతూ ముదిరాజ్ లను ఏకధాటిగా తీసుకోవచ్చన ఘనత కరణందే అని అన్నారు. ముదిరాజ్ పితామ హుడు కరణం వెంకటేశం విగ్రహ ఆవిష్కరణ త్వరలోనే వుంటుందని తెలియ జేశారు. నేటి కార్యక్రమనికి ముదిరాజ్ కులస్తులు భారీగా తరలి రావాలని సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సమయం లేదు మిత్రమా.. కాంట్రవర్సీలు వద్దు..!

- షాద్ నగర్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు బచ్చలి నరసింహ, ఈశ్వర్ రాజు
- ఎమ్మెల్యేకు సమాచారం ఇచ్చారు
- షాద్ నగర్ మున్సిపాలిటీలో అవినీతి కార్యక్రమాలకు తావులేదు
- పార్కుల రక్షణ కోసం అభివృద్ధినిధులు






**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిపాలన సమయం మరో రెండు నెలలు మాత్రమే మిగిలి ఉందని, ఇలాంటి సమయంలో సంపూర్ణ అభివృద్ధి సాధించేందుకు సమయం లేదు మిత్రులారా కలిసి అభివృద్ధి చేసుకుందాం అంటూ బీఆర్ఎస్ పట్టణ కౌన్సిలర్లు బచ్చలి నరసింహ, ఈశ్వర్ రాజులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం జరిగిన మున్సిపాలిటీ సర్వసభ్య సాధన సమావేశం పట్ల జరుగుతున్న రాద్ధాంతం పై వారు స్పందించారు. ఈ సందర్భంగా బచ్చలి నరసింహ, ఈశ్వర్ రాజులు పేర్కొంటూ.. సర్వసభ్య సమావేశం సమాచారం ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఎజెండా కూడా పంపించడం జరిగిందని పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మర్యాదపూర్వకంగా మున్సిపల్ చైర్మన్ ఫోన్ కూడా చేయడం జరిగిందని, అయితే ఫోన్ లిఫ్ట్ కాలేదని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు శ్రావణి, సర్వర్ పాట ఆరోపించిన విధంగా ఎలాంటి సమాచార లోపం కానీ అభివృద్ధి విషయంలో ఎలాంటి అక్రమాలు కానీ జరగలేదని వారు పేర్కొన్నారు. పరిపాలనాపరంగా మున్సిపాలిటీకి మరో రెండు నెలలు మాత్రమే తమకు సేవ చేసుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. ఇలాంటి చివరి సమయంలో అనవసరంగా మున్సిపాలిటీకి సంబంధించిన అభివృద్ధి పనులను అడ్డుకోవడం లేదా వివాదాలు సృష్టించుకోవడం మంచిది కాదని, అభివృద్ధిపై కలిసి పనిచేసుకుంటే ఎంతో మంచిదని వారు హితవు పలికారు. పట్టణంలోని అన్ని వార్డులలో నిధులు కౌన్సిలర్లకు సమానంగా వస్తాయని, ఎవరి పట్ల వివక్ష కూడా లేదని ఈ సందర్భంగా వారు చెప్పుకొచ్చారు. అంతేకాకుండా పార్కు స్థలాలను రక్షించే విధంగా కొన్ని నిధులు కేటాయించి వాటికి సంబంధించిన పూర్తి అభివృద్ధి చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, ఇందులో ఎలాంటి అవకతవకలు కానీ అక్రమాలకు తావు లేదని వారు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం గత నాలుగున్నర ఏళ్లుగా ఎంతో అభివృద్ధి సాధించే విధంగా నిత్యం కష్టపడుతూనే ఉన్నారని చివరి సమయంలో ఈలాంటి వివాదాలకు పోకుండా మిగతా సమయం మొత్తం అభివృద్ధి వైపు దృష్టి కేంద్రీకరిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వారు కోరారు. ఇక సర్వసభ్య సమావేశ ఆహ్వానాలు, అదేవిధంగా గత 24వ తేదీన ఎజెండాలు గౌరవ సభ్యులు అందరికీ మున్సిపాలిటీ తరఫున ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న శిక్షణ శిబిరం దృశ్య కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లారని ఇన్చార్జిగా మున్సిపల్ మేనేజర్ వ్యవహరించారని ఆయన సమక్షంలోనే మున్సిపల్ చైర్మన్ కే. నరేందర్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం సజావుగా కొనసాగిందని బచ్చలి నరసింహ, ఈశ్వర్ రాజు పేర్కొన్నారు. లేనిపోని విమర్శలు ఆరోపణలు సరికాదని వాస్తవాలు గ్రహించి పట్టణ అభివృద్ధికి తక్కువ సమయం మిగిలి ఉంది కాబట్టి అభివృద్ధి చేసే దిశగా అందరూ కలిసి రావాలని స్నేహపూర్వకమైన అభివృద్ధి సాధించాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్





**కౌడిపల్లి (నవభూమి):-** మండలంలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకున్న నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారు ఎంతో మహిమగల అమ్మవారని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోరికలు నెరవేర్చి అమ్మవారిని భక్తులు కోరికలు నెరవేరిన అనంతరం అమ్మవారి ఆలయం వద్ద భక్తులు కానుకలను సమర్పించడం జరుగుతుందని తెలిపారు వారితోపాటు అశోక్ గౌడ్ యువసేన కార్యకర్తలు సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఎమ్మెస్సార్ యువసేన అధ్యక్షులు మన్నె సాయి చరణ్‌ను అభినందించిన, మంత్రి దామోదర రాజనర్సింహా



**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండలం సంగాయిపేట గ్రామానికి చెందిన ఎమ్మెస్సార్ యువసేన అధ్యక్షులు మన్నె సాయి చరణ్ సేవ దృక్పథంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ వినాయక, దుర్గ భవాని నవరాత్రుల ఉత్సవాలకు విగ్రహ దాతగా నిరుపేదలకు అప్తుడై ముందుకు వెళ్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను సంగారెడ్డిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. తదనంతరం మంత్రి మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను వారికి నా ఆశీస్సులు ఉంటాయని అన్నారని మన్నె సాయి చరణ్ తెలిపారు.

## నవభూమి వార్తకు స్పందన బస్ స్టేషన్ పరిసరాల్లో చెత్తాచెదారాల తొలగింపు

**ఉట్నూర్, నవభూమి:-** ఉట్నూర్ బస్ స్టేషన్ పరిసరాల రాజ్యం ఎలుతున్న సమస్యలవార్త కదనాంపై ఆర్టీసీ అధికారులు మంగళవారం స్పందించారు. బస్ స్టేషన్ లో ఉన్న చెత్తాచెదారాన్ని నీటి కుళాయి వద్ద ఉన్న అపరిశుభ్రతని తొలగించేలా చర్యలు తీసుకున్నారు ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రోజురోజు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రాజకీయ దందా మాది కాదు..

# చేతకాని దద్దమ్మలు మీరు..!

- తప్పు చేసింది మీరు.. నిందించేది మమ్మల్ని
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మీ "ఇష్టం వచ్చినోళ్లకు" ఇచ్చారు
- మీ బండారం బయటపడుతుందననే అరుపులు పెడబొబ్బలు
- బరాబర్ బస్తీల్లో తిరుగుతాం అర్హులను గుర్తిస్తాం
- మా ఎమ్మెల్యేను విమర్శిస్తే ఖబర్దార్.
- ఓట్ల కోసం ఇల్లిల్లు తిరిగి ఆధార్ కార్డులు సేకరించి డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ఓట్లు వేయించుకుంది మీరు
- పదేళ్ల ప్రభుత్వంలో ఉండి అర్హులకు డబుల్ బెడ్ రూములు ఎందుకు ఇవ్వలేదు
- పేదలకు ఇల్లు ఇవ్వని మీరు మమ్మల్ని విమర్శించడమా..?
- దందా చేసింది ఎవరో మరికొద్ది రోజుల్లో తేలిపోతుంది.
- షాద్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వివాదంపై కాంగ్రెస్ "ఘాటైన కౌంటర్"



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** పదేళ్ళు అధికారం చేతుల్లో పెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ఇండ్లను కేటాయించకుండా ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చూసిన షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేతకాని దద్దమ్మలని, కట్టిన ఇండ్లు పేదలకు పంచకుండా చేతులెత్తేసిన చేతకాని నాయకులు కాంగ్రెస్ పార్టీ పై, తమ ఎమ్మెల్యే పై అసత్య ప్రచారం చేస్తుందని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. మంగళవారం షాద్ నగర్ పట్టణంలో పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, చెంది తిరుపతి రెడ్డి, బాలరాజు గౌడ్, చంద్రశేఖర్, ఎండి ఇబ్రహీం, జమ్రుత్ ఖాన్ తదితరులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షాద్ నగర్ బిఆర్ఎస్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎస్ నటరాజ్, చైర్మన్ నరేందర్ తదితరులు చేసిన విమర్శలను కాంగ్రెస్ తిప్పి కొట్టింది. ఈ సందర్భంగా పి రఘు, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చెన్నయ్య, బలరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై రాజకీయ దందా నడిపింది బిఆర్ఎస్ నాయకులని ప్రతి విమర్శ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొత్తం 3000 కు పైగా దరఖాస్తులు పేద ప్రజల నుండి వచ్చాయని, అందులో 1700 మందికి ఇళ్లను నిర్మించి 1522 మందిని లబ్ధిదారులుగా ఆనాటి ప్రభుత్వం సెలక్షన్ చేసిందని తెలిపారు. ఇంతమందిని గుర్తించి కేవలం రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్ చేతుల మీదుగా పట్టుమని పదిమందికి కూడా ఇళ్లను ఇవ్వకుండా కొంతమందికి మాత్రమే నామమాత్రంగా ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు ఈ ప్రభుత్వం చేయకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో అప్పటి కలెక్టర్ శశాంకను పిలిచి డబుల్ బెడ్ రూమ్ స్థితిగతులను పరిశీలించడం జరిగిందని, అవసరమైతే మిగతా పనులు పూర్తి చేసి రెండు నెలల్లో నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి కేటాయించే విధంగా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి లబ్ధిదారుల్లో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు చెబుతున్న తప్పుడు లెక్కలు ఎవరికి అర్థం కావని అన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఇండ్లను పంచకుండా ఎందుకు కాలయాపన చేశారు..? నిరుపేదలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎల్లప్పుడూ ఉంటాయని అదేం కొత్త కాదని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజల వద్దకు ప్రచారం సందర్భంగా తిరిగినప్పుడు ఎంతోమంది నిరుపేదలు తమ దృష్టికి ఇండ్ల సమస్య తీసుకువచ్చారని తమను నమ్మి ఓటేసిన ప్రజలకు అర్హులను గుర్తించి వారికి ఇండ్లను ఇవ్వాల్సిన బాధ్యత తలపై ఉందని, ప్రభుత్వానికి అర్జీలు పెట్టాల్సిన బాధ్యత తమపై ముఖ్యంగా ఉందంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓ జాతీయ పార్టీ అని బిఆర్ఎస్ లా పుట్టగొడుగు పార్టీ కాదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ కమిటీ తరపున బరాబర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిజమైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వానికి తెలియజేస్తామని ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మీరు చేసింది దందా.. మేము చేస్తున్నది సేవా అని బిఆర్ఎస్ విమర్శలను తిప్పి కొట్టారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కొంతమంది నాయకులు విచ్చలవిడిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పిస్తామని డబ్బులు దండుకొని ఇప్పుడు ఇండ్లు రావడం లేదని తెలిసి దసరా సమయంలో కొంతమందిని రెచ్చగొట్టి ఇళ్లలోకి పంపించారని బిఆర్ఎస్ దళారులేనని ఘాటు విమర్శలు చేశారు. డబ్బులు దండుకున్న నాయకులు ఇప్పుడు తాము సూచించిన వారికి ఇండ్లు రావని తెలిసి గగ్గోలు పెడుతున్నారని, ఆ అపనిందలు తమ ప్రభుత్వం పై వేస్తున్నారని ఘాటు ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఉన్న సమయంలోనే వారి లెక్కల ప్రకారం 1700 మందికి ఇల్లు నిర్మించారని చెబుతూ సోలిపూర్ శివారులో నాలుగు ఎకరాల 427 గుంటలో జి ప్లస్ త్రీ భవనంలో 324 ఇండ్లు అదేవిధంగా గుండ్లకుంట ఫీల్డ్ 5లో మూడు ఎకరాల 26 గుంటల్లో జి ప్లస్ త్రీ భవనంలో 300 ఇండ్లు, గుండ్లకుంట శివారు ఫీల్డ్ 7/1 లో జి ప్లస్ త్రీ భవనంలో 462 ఇండ్లు, అలాగే దూసకల్ రోడ్డులో ఐదు ఎకరాల 56 గుంటల్లో జి ప్లస్ త్రీ భవనంలో 498 ఇండ్లు, ఫరూక్ నగర్ గుండ్లకుంట శివారు రెండు ఎకరాల్లో జి ప్లస్ త్రీ భవనంలో 116 ఇండ్లు నిర్మించి పేద ప్రజలకు ఎందుకు ఇండ్లు మంజూరు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఇళ్ల పట్టాలు ఇస్తేనే ఫైనల్..!**

లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించామని చెబుతున్న బిఆర్ఎస్ నాయకులు సిగ్గుపడాలని కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చెన్నయ్య, రఘు, బాలరాజు గౌడ్ తదితరులు విమర్శించారు. ఇండ్లను అధికారులే ఫైనల్ చేశారని చెబుతున్నవారు మరి వారికి ఇండ్ల పట్టాలు బాధ్యతగల వారు ఎందుకు ఇప్పించలేదో ప్రజలకు పత్రిక ముఖంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సెలక్షన్ వేరు, పట్టాలు ఇచ్చి ఫైనల్ చేయడం వేరని ఈ మాత్రం ఇంకితం లేకపోవడం బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే చెల్లిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు ఇళ్లను కేటాయించాక గత ప్రభుత్వంలో లబ్ధిదారుల నుండి డబ్బులు దండుకున్న వారి తడాఖాను ప్రజలే చూపుతారని జోస్యం చెప్పారు. మరోసారి కాంగ్రెస్ పార్టీపై అవాకులు.. చవాకులు మాట్లాడినా, తమ ఎమ్మెల్యేను డబుల్ బెడ్ రూమ్ విషయంలో విమర్శించినా ఊరుకునే ప్రసక్తే లేదని అందరి జాతకాలు బయటపెడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, చెంది తిరుపతిరెడ్డి, చెన్నయ్య, ఇబ్రహీం, జమ్రుత్ ఖాన్, చంద్రశేఖర్, అలీమ్, జాఫర్, హైదర్ గోరి, కబీర్, సత్తయ్య, పులుసు మామిడి జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## 70 సంవత్సరాలు పైబడిన వారికి ఆయుష్మాన్ కార్డు









**వాజేడు అక్టోబర్ 29 నవభూమి:-** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 70 సంవత్సరాలు పైబడిన వారికి ఆయుష్మాన్ కార్డు పంపిణీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశించారు అధికారుల ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రగల్లపల్లి సబ్ సెంటర్ పరిధిలో మంగళవారం ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి సందేశాన్ని వైద్య అధికారులు,గ్రామస్తులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం కల్పించారు.దేశంలో 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు ద్వారా అభయ్ కార్డు పొందాలని ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల రూపాయలను ఆర్థిక సాయం పొందవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యాధికారి కొమరం మహేంద్రర్,మధుకర్, పల్లె దావకాన వైద్య అధికారి జ్ఞానస. హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య



**కౌడిపల్లి(నవభూమి):-** ఉరి వేసుకుని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని సలాబత్ పూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన చాకలి కిష్టయ్య కుమారుడు చాకలి శ్రీకాంత్ 19 సం, సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి పొలం వద్దకు వెళ్లిన శ్రీకాంత్ సాయంత్రం పొలం నుండి తర్వాత వస్తానని మీరు ఇంటికి వెళ్ళండి అని తల్లి తండ్రిని పంపించాడు తర్వాత రాత్రి 8 అయిన ఇంటికి చేరుకోనేలేదని వెతకగా పొలం వద్ద ఉరివేసుకొని శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు శ్రీకాంత్ ప్రేమించిన అమ్మాయి ఇంటికి వస్తానని ఫోన్లో మాట్లాడడంతో అమ్మాయి ఇంటికి వస్తే కుటుంబ సభ్యులకు ఎలా వివరించాలని మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తండ్రి ఫిర్యాదులు పేర్కొన్నారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు

# జర్నలిస్టుల ఇంటి స్థలాల దరఖాస్తులు అందజేత

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ నాయకులకు అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో ఫారాలు అందజేత
- హాజరైన జర్నలిస్టు వెల్ఫేర్ హౌసింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు బండి సంపత్ కుమార్





**కురవి అక్టోబర్ 29 నవభూమి:** జర్నలిస్టుల ఇంటి స్థలాల దరఖాస్తులను టియుడబ్ల్యూజే (ఐజేయు) హౌసింగ్ వెల్ఫేర్ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ గార్లకు అందజేయడం జరిగిందని యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కొరకు టి.యు డబ్ల్యూ.జే(ఐ జే యు ) కృషి చేస్తుందని అందులో భాగంగానే యూనియన్ పోరాట ఫలితంగా జర్నలిస్టుల కాంక్షను నెరవేర్చేందుకు ఇంటి స్థలాలను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు జర్నలిస్టుల వివరాలను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్, కురవి మండల అధ్యక్షుడు గుంటి సురేష్, ప్రధాన కార్యదర్శి తేజావత్ ప్రమోద్ నాయక్, ఉపాధ్యక్షుడు గండమల్ల రోశయ్య, దూది కట్ల రవీంద్ర చారి, గడిల రంజిత్, సీరోల్ మండల ప్రధాన కార్యదర్శి మద్ది వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహాసభ అభ్యున్నతికి పాటుపడుతా

- బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ
- మహాసభ జిల్లా యువత నూతన అధ్యక్షుడిగా శ్రీధర్ వర్మ నియమకం
- బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపిన శ్రీధర్ వర్మ



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** బీసీల అభ్యున్నతి కోసం, బీసీ మహాసభ ఆశయ సాధన కోసం శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా నూతన యువత అధ్యక్షులుగా నియమితులైన శ్రీధర్ వర్మ పేర్కొన్నారు. బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుగాడి శ్రీనివాస్ మంగళవారం రంగారెడ్డి యువత విభాగం జిల్లా అధ్యక్షుడిగా శ్రీధర్ వర్మను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ మహాసభ ఆశయాల కనుగుణంగా, నిబంధనలకు లోబడి కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. అంతేకాకుండా బీసీ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సేవా కార్యక్రమాలలో పాల్గొనడం, పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, బీసీ మహాసభ సంస్థకు అన్నివేళలా సహకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. తనకి ఈ పదవి రావడానికి సహకరించిన బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ తదితరులకు శ్రీధర్ వర్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్‌ఎస్ కాంగ్రెస్ దొందు దొందే..!

- ఎస్‌ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్
- విద్యార్థుల సమస్యలపై ఫరూక్ నగర్ తహసిల్దార్ కార్యాలయం ముట్టడి
- వందలాది మంది విద్యార్థులతో నిరసన




**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాలన దొందు దొందేనని 8,300 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్పులు విడుదల చేయకుండా విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ విమర్శించారు. మంగళవారం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ మండల రెవెన్యూ కార్యాలయాన్ని వందలాదిమంది విద్యార్థులతో కలిసి ముట్టడించారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు తహసిల్దార్ కు అందించారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ గెలిచాక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా టిఆర్ఎస్ బాటలోనే వెళ్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8300 కోట్ల బకాయిలు ఉన్నాయని, రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 730 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్స్ రాకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వని దయనీయ పరిస్థితి నెలకొందని, విద్యాభ్యాసం పూర్తి చేసుకుని విద్యార్థులు సర్టిఫికెట్లు లేక పై చదువులు చదవలేక ఏం చేయాలో తెలియక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇదే పరిస్థితి దాపురించిందని శ్రీకాంత్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిస్తే ఒకే దఫాలో స్కాలర్షిప్ లను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని అయినా ఇప్పటివరకు ఈ సమస్యను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు సర్టిఫికెట్లు లేదా ఏం చేయాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు సుమయిర్, శివ సాగర్ అఖిల్ యశ్వంత్ తరుణ్ చందు మాస్ మహేందర్ ఫారన్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ అర్బన్ డెవలప్మెంట్‌గా ఏర్పాటు(మూడ)

### హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



**మెదక్ ప్రతినిధి నవభూమి:** మెదక్ అర్బన్ డెవలప్మెంట్ గా ఏర్పాటు (మూడ)ఏర్పాటు చేయడం పై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు హాఫీ జోద్దీన్,మేకల రవిలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం గత 10 సం. పాలనలో మెదక్ ను మూడ చేస్తామని మాట ఇచ్చి మాట తప్పిందని ఆరోపించారు. కానీ మా ప్రభుత్వం ,మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు పది నెలల వ్యవది లోనే మూడ ఏర్పాటు చేసి మెదక్ ను అభివృద్ధి పథంలో నడి పింఛనున్నారు.మూడ తో కేవలం మెదక్ పట్టణం మే కాకుండా జిల్లా లోని2 వందల 89గ్రామాలను మూథ లొ కలుపుతూ, అన్ని గ్రామ లను కూడా అభివృద్ధిచే యనున్నారు. ఈ మూథ వల్ల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మెదక్ అభివృద్ధి చెందుతుందని ఆశభావం వ్యక్తం చేశారు. మూథ ఏర్పాటు కు కృషి చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు, రాష్ట్ర మంత్రులు దామోదర రాజానర్సింహా , ఇంచార్జి మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో ముజీబ్, సలీం ,దమ్మ వెంకన్న తదితరులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు యువ నాయకుడు కబీర్ వంద కుర్చీల అందజేత







**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కు గాంధీ నగర్ కాలనీ చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు కబీర్ తన సొంత ఖర్చులతో జూనియర్ కళాశాల కు 100 కుర్చీలు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ కు అందజేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దాన గుణం ఉన్న వ్యక్తులు గ్రామ అభివృద్ధి కాంక్షించే యువకులు ఉన్న గ్రామం ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుందని ఇలాంటి దానగుణం ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమం లో బాబర్ అలీ ఖాన్, తిరుపతి రెడ్డి,జమృద్ ఖాన్, ఇబ్రహీం, రఘు,అలీం సఖిబ్, ముబారక్ అలీ ఖాన్, ఖదిర్, మహబూబ్, ఫయాజ్, జఫర్ ఖాన్, రవితేజ, మొహమ్మద్, జోయబ్, సబెర్, అఫ్రోజ్, జమీర్, అబ్బు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కందగిరి జాతర ఏర్పాట్లపై అధికారులతో

# ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సమీక్ష

- జాతర ఏర్పాట్లపై చేయవలసిన పనులపై అధికారులకు దిశ నిర్దేశం.
- భక్తులకు ఆటంకం ఏర్పడకుండా సంపూర్తిగా ఏర్పాట్లు పూర్తి చేయాలి.
- జాతర పరులను పూర్తి చేసి జిల్లా ఖ్యాతిని పెంపొందించాలి
- అలసత్వం వహిస్తే వేటు తప్పదు...!
- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రనాయక్









**కురవి అక్టోబర్ 29 నవభూమి:** కందగిరి జాతర ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జటోతు రామచంద్రనాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలో పర్యటించిన కందికొండ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు ఇటీవల కురిసిన వర్షానికి పాడైన రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయాలని కొండపై గుంతలు ఏర్పడిన దారిని మరమ్మతలు చేసి

జాతరకు ముందే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర జరిగే నేపథ్యంలో ఏర్పడే ట్రాఫిక్ ఆంక్షలను పోలీస్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో రక్షణ ఏర్పాట్లను ముమ్మరంగా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. భక్తులకు ఇలాంటి ఇక్కట్లు జరగకుండా శాంతియుత వాతావరణంలో జాతర జరగాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు దర్శనానికి వచ్చే భక్తులకు నీటి వసతి మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచి అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. కందికొండ జాతర ఉత్సవాల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఖ్యాతిని పెంపొందించే విధంగా ఉండాలని ఆయన సూచించారు. అలసత్వం వహించిన అధికారులపై వేటు తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కురవి మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, తొర్రూర్ డి.ఎస్.పి, శిరోల్ నాగేష్, గుండ్రాతి మడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, సీరోల్ మండల ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజనీకాంత్, జెర్రిపోతుల మహేష్ గౌడ్, అనిల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్‌లో సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

- "సదర్" ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా 'నడికూడ యాదగిరి యాదవ్' ఏకగ్రీవ ఎన్నిక
- నడికూడ యాదగిరి యాదవ్‌ను ఘనంగా సన్మానించిన యాదవ సంఘం సభ్యులు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో నవంబర్ 10వ తారీఖున జరిగే "సదర్ సమ్మేళనం" కార్యక్రమాన్ని రాజకీయాలకతీతంగా అందరి సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని

సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నడికూడ యాదగిరి యాదవ్ అన్నారు. ఈరోజు స్థానిక యాదాద్రి గ్రాండ్ హొటల్ లో షాద్ నగర్ నియోజకవర్గంలోని యాదవ సంఘం నాయకులు, సభ్యుల సమక్షంలో సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా నడికూడ యాదగిరి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సంఘం ముఖ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవ సదర్ పండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి నిర్ణయించుకున్న ఈ యాదవ సాంప్రదాయ దున్నపోతుల సదర్ సయ్యాటను షాద్ నగర్ లో ఘనంగా నిర్వహించాలని ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా కుల మతాల కతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని, అలాగే సదర్ కమిటీ అధ్యక్షుడు నడికూడ యాదగిరి యాదవ్ కు అన్ని విధాలుగా మా యొక్క తోడ్పాటుతో పాటు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. అనంతరం యాదవ సంఘం నాయకులు సభ్యులు సదర్ కమిటీ అధ్యక్షులు యాదగిరి యాదవ్ కు శు భాకాంక్షలు తెలుపి శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మల్లేష్ యాదవ్,ద%శీ%గు శ్రీనివాస్ యాదవ్, నడికూడ రఘునాథ్ యాదవ్,జంగ నరసింహులు యాదవ్, తుమ్మల నర్సింలు యాదవ్, చక్కటి వెంకటేష్ యాదవ్, పసుల నర్సిములు యాదవ్,ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, ఎల్లనమోని గిరి యాదవ్, తుమ్మల జగన్ యాదవ్, నక్క బాల్ రాజ్ యాదవ్, సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, దొంద్ర ప్రవీణ్ యాదవ్, నడికూడ నర్సింలు యాదవ్, బాలమోని మల్లేష్, పద్మారం వెంకటేష్ యాదవ్, పోచమోని రమేష్ యాదవ్, రవి యాదవ్, మాధవులు యాదవ్, అనేమోని కృష్ణ యాదవ్, నడికూడా శ్రీనివాస్ యాదవ్, నడికూడా రాజు యాదవ్, మురళి యాదవ్,సంతోష్ యాదవ్,రేణుకేష్ యాదవ్, నడికుడ అశోక్ యాదవ్, వట్టెల లింగం యాదవ్, అనిల్ యాదవ్, చిన్నయ్యగారి వెంకటేశ్ యాదవ్, పరశురాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్ వేలంపాట వాయిదా తహశీల్దార్ గఫార్ మియా



**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న పైడి శ్రీధర్ గుప్తా రైస్ మిల్, వ్యవసాయతర భూములను మంగళవారం నాడు బహిరంగ వేలంపాట నిర్వహించగా ఇట్టి వేలంపాటకు బిడ్డార్స్ రాకపోవడంతో వేలంపాట వాయిదా వేసినట్లు తహశీల్దార్ గఫర్ మియా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పైడి శ్రీధర్ గుప్త కి సంబంధించిన రైస్ మిల్ వ్యవసాయ తర భూములను బహిరంగ వేలం నిర్వహించబడుతున్నట్లు వారం రోజుల నుండి పత్రిక ప్రకటన చేసి మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద బహిరంగ వేలంపాట నిర్వహించగా నలుగురు బిడ్డార్స్ వేలం పాటలో పాల్గొన్నప్పటికీ రైస్ మిల్ కు సంబంధించిన అనుమతులు సరిగా లేకపోవడంతో పాటు అందులో ఉన్నటువంటి మిషనరీ శ్రీధర్ గుప్తా పేరుపై లేకపోవడంతో వేలంపాటలో పాల్గొన్న బిడ్డార్స్ వెనుతిరిగి వెళ్లిపోయినట్లు తహశీల్దార్ గఫర్ మియా తెలిపారు మళ్లీ ఎప్పుడు వేలంపాట నిర్వహించేది జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించబడుతుందని ఆయన వెల్లడించారు

# అభివృద్ధికి ఆదర్శం మన ఎమ్మెల్యే

## కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు నాయక్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** నియోజకవర్గం అభివృద్ధికి ఆదర్శంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి నిలిచారని, అన్ని మండలాలు, గ్రామాలు, తండాల అభ్యున్నతికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాటు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు నాయక్ కొనియాడారు. శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రత్యేక చొరవతో బాలానగర్ త్వరలో మున్సిపాలిటీగా మారబోతుండడం ఎంతో హర్షించదగ్గ విషయమని సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పలు వినతులను సీఎం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఎమ్మెల్యే వినతుల పట్ల సీఎం సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. అడిగిన వెంటనే బాలానగర్ ను మున్సిపాలిటీగా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకులంగా స్పందించడం పట్ల మండల ప్రజల తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి, అన్ని మండలాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నారని రాజు నాయక్ ప్రశంసించారు.

# కౌడిపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం



**కౌడిపల్లి (నవభూమి):-** మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం నాడు భక్తులతో రద్దీ నెలకొంది ప్రతి మంగళవారం నాడు శ్రీ రేణుక మాతకు పంచామృత విశేషాలు నూతన వస్త్ర పుష్పాలంకరణతో పాటు కుంకుమార్చన నిర్వహించి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని గౌడ సంఘ అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ తెలిపారు గ్రామ పురోహితులు కోలాచల సుమన్ శర్మ అమ్మవారికి ఘనంగా పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు పెద్దగా హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు ఈ కార్యక్రమంలో దుర్గా గౌడ్, రమేష్ గౌడ్, వెంకట్ గౌడ్, పుండరీకన్ గౌడ్ తోపాటు కౌడిపల్లి గౌడ సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలాల అభ్యున్నతికి పాటుపడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

## బాలానగర్ మున్సిపాలిటీగా మారబోతుండడం గొప్ప విషయం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు నాయక్





**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల నియోజకవర్గం లోని అన్ని మండలాలు, గ్రామాలు, తండాల అభ్యున్నతికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాటు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు నాయక్ కొనియాడారు. శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రత్యేక చొరవతో బాలానగర్ త్వరలో మున్సిపాలిటీగా మారబోతుండడం ఎంతో హర్షించదగ్గ విషయమని సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పలు వినతులను సీఎం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఎమ్మెల్యే వినతుల పట్ల సీఎం సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. అడిగిన వెంటనే బాలానగర్ ను మున్సిపాలిటీగా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకులంగా స్పందించడం పట్ల మండల ప్రజల తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి, అన్ని మండలాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నారని రాజు నాయక్ ప్రశంసించారు.

# సిపిఎం మహాసభలు విజయవంతం చేయాలి ఇంటింటి ప్రచార నిర్వహించిన సిపిఎం నాయకులు



**వీపనగండ్ల అక్టోబర్ 29 నవభూమి** వీపనగండ్ల లో నవంబర్ 10 11 తేదీల్లో జరిగే సిపిఎం జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ గోవర్ధనగిరి గ్రామంలో సిపిఎం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కర పత్రాలు పంచుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు తూముకుంట భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,,, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. మహాసభలు విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. మహా సభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి మండల నాయకులు ఎండి మహబూబ్ భాష,
సీనియర్ నాయకులు ఎం వెంకటస్వామి, పెద్ద కాజా, గ్రామ కన్వీనర్ రవి ప్రసాద్ నాయకులు ఖాజా హుస్సేన్, మౌలాలి, శ్రీనివాసులు, బిచ్చన్న, కృష్ణయ్య పాల్గొన్నారు

# సర్పంచ్ పదవి ఏకగ్రీవం చేస్తే 2 కోట్లు ఇస్తా..!!




**అలంపూర్,అక్టోబర్ 29,(నవభూమిన్యూస్ ప్రతినిధి):-** జోగులాంబ గద్వాల జిల్లలోని ఎర్రవెల్లి గ్రామపంచాయతీకి ఏకగ్రీవంగా సర్పంచ్ గా తనను ఎన్నుకుంటే ఏకంగా ఒకేసారి 2 కోట్లు ఇస్తానని ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి చెప్పడంసోషల్ మీడియాలో వచ్చిన పోస్టు వైరల్ అవుతుంది. గ్రామానికి చెందిన పూల మద్దిలేటి అనే వ్యక్తి సర్పంచ్ గా తనను ఎన్నుకోవాలని ఎర్రవెల్లి గ్రామ ప్రజలకు తెలియజేశారు.పోటీ లేకుండా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధి చేస్తానని,రెండు కోట్ల రూపాయలను పంచాయతీ పరిధిలోని ప్రజలకు పండగల సందర్భంగా ఇస్తానని తెలిపారు. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.గతంలో సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల వరకు ఖర్చు అయి ఉంటదని, అందుకేనేమో ఏకంగా ఒకేసారి రెండు కోట్లు ఇస్తానని ఈ అభ్యర్థి చెప్పడం కరెక్టే అని ఎర్రవల్లి గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు.

# చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలని చంపేస్తున్న స్ట్రీట్ ఫుడ్



**కల్వకుర్తి,నవభూమి:-** ఈరోజులో ఎక్కడపడితే అక్కడ, ఏదిపడితే అదిలాగించేస్తున్నాం..చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ఇష్టమైన స్నాక్స్ ను ఆరగించేస్తున్నాం.. అయితే.. స్ట్రీట్ ఫుడ్స్ తినడం వల్ల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని హెచ్చరిస్తున్నారు డాక్టర్లు. హైదరాబాద్ లో ఓ మహిళ తనకు ఇష్టమైన మోమోస్ తిని ప్రాణం పోగొట్టుకుంది.అంతకు ముందు షవర్మాతిని చాలా మంది అస్వస్థతకు గురయ్యారు. పానీపూరి బహుశా దీన్ని ఇష్టపడని వారు ఉండరేమో.. సాయంత్రం అయ్యిందంటే చాలు.. కొందరు పానీపూరి బండి వద్ద క్యూ కట్టేస్తుంటారు.చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అందరూ అమితంగా ఇష్టపడే పానీ పూరి..స్ట్రీట్ ఫుడ్ లో అత్యంత ప్రమాదకరమైనది వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇందులో డేంజరస్ బ్యాక్టీరియాతో పాటు రసాయనాలు కూడా ఉంటాయని అంటున్నారు. అంతేకాదు పానీపూరిలో ఉపయోగించే వడకట్టని నీరు వల్ల కలరా బారిన పడే ప్రమాదం ఉందని అంటున్నారు.కొన్నిసార్లు మసాలా నీటిలో ఉపయోగించే సింథటిక్ రంగులు కూడా మన ఆరోగ్యంపై పెను ప్రభావం చూపిస్తాయి.పానీపూరి వల్ల గుండె జబ్బులు, ఇమ్యూనిటీ డిజార్డర్స్ వంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

# 37వ డివిజన్లో బిజెపి సభ్యత్వ నమోదు

**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 29:** భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని 37వ డివిజన్ లో 222,223 బూతుల యందు, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వాలను నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి వీరభద్ర మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పరితీరు వల్ల ప్రజలు బిజెపిలో చేరటానికి ఆకర్షితులు అవుతున్నారని, ఇంకా పది కాలాలపాటు ప్రధాని నరేంద్ర మోడీ కొనసాగితే దేశం ప్రపంచం లోనే మొదటి స్థానానికి చేరుతుందని అవినీతి లేని, తదితరులు పాల్గొన్నారు.